# మెప్మా - సామాజిక, ఆర్థిక కుటుంబ సర్వే 89 కాలమ్ పట్టిక సూచనలు - 2013

**A.** 89 కాలమ్ జాబితా నింపడానికి సూచనలుః

పేద కుటుంబముల వివరముల జాబితాను ఏ విధంగా నింపవలెనో ఈ క్రింద ఇవ్వబడిన సూచనల ద్వారా తెలుపబడినవి.

1. పెద్ద అక్షరములతో శుభ్రంగా వ్రాయండి.
2. ఖాళీలు వదలకండి
3. ఒక్కొక్క ఇంటికి ఒక్కొక్క షెడ్యూల్డ్‌ను ఉపయోగించండి.

విభాగము **I.** స్లమ్ కు సంబంధించిన వివరాలు మొదటి భాగము సర్వేలో ఇవ్వబడినవి.

విభాగము **II.** కుటుంబ సర్వే మరియు జీవనోపాధుల సర్వే నమూనా నింపుటకు సూచనలు ఈ క్రింద ఇవ్వబడినవి.

విభాగము **III.** 1. కుటుంబ వివరములుః

కాలం నెం.1 : స్లమ్ సర్వే రికార్డు ప్రకారం వాడ (ఆ యొక్క స్లమ్) పేరు వ్రాయవలెను. మరియు దాని యొక్క కోడ్ నెంబరు కూడా దానికి ఎదురుగా వున్న గళ్ళలో నింపవలెను.

కాలం నెం.2ః మున్సిపల్ రికార్డ్స్ ప్రకారం ఆ యొక్క ఇంటి నెంబర్ వ్రాయండి. ఒకవేళ ఆ ఇంటికి నెంబర్ లేకుంటే దగ్గర నెంబరు వ్రాసి/1 అని వ్రాయండి.

కాలం నెం.3ః ఆ కుటుంబం యొక్క యజమాని పేరు దానికి ఎదురుగా వున్న ఖాళీలో వ్రాయవలెను.

కాలం నెం.4ః ఆ కుటుంబ యజమాని పురుషుడు/స్త్రీ ఏది సరియైనదో దానిని "√" టిక్ చేయవలెను.

కాలం నెం.5ః కుటుంబ యజమాని యొక్క తండ్రి/భర్త పేరు దానికెదురుగా ఉన్న ఖాళీలో వ్రాయవలెను.

కాలం నెం.6ః ఒకవేళ కుటుంబ యొక్క పెద్ద మహిళ అయినచో అట్టి మహిళ యొక్క స్థితిగతులు 01-వివాహిత 02-విధవరాలు 03-ఒంటరి 04-విడాకులు 05-పెళ్లికాని తల్లి 99-ఇతరులు

కాలం నెం.7ః పేద కుటుంబ వివరముల జాబితా పూరించేటప్పుడు మీరు కుటుంబ యజమాని/అతను/ఆమె షెడ్యూల్డ్ కులము లేదా వెనుకబడిన తరగతులకు చెందినవారు అవునా కాదా తెలుసుకొనవలెను. అవును అనిన ఆ తెగ పేరు/ ఆ కులము లేదా వెనుకబడిన తరగతులు తెలుసుకొని ఈ క్రింది చూపిన కోడ్‌లను పరిశీలించి అందులో ఏది సరియైనదో గుర్తించి కాలం ఎదురుగా వున్న బాక్సును ఆ కోడ్ నెంబరుతో పూరించవలెను.

01-ఓ.సి 02-షెడ్యూల్డ్ కులము (ఎస్.సి) 03-షెడ్యూల్డు తెగలు (ఎస్.టి) 04-వెనుకబడిన తరగతులు (బి.సి) 99-ఇతరములు.

కాలం నెం.8ః ఈ కాలంను పూరించేటప్పుడు ఆ కుటుంబ యజమాని తెల్పిన ఉపకులం పేరుతో ఆ ఖాళీని పూరించవలెను.

కాలం నెం.9 : పేద కుటుంబ వివరముల జాబితా పూరించేటప్పుడు ఆ కుటుంబం యొక్క యజమాని తన మతమునకు సంబంధించి తెల్పిన మతమును మాత్రమే పరిగణలోకి తీసుకొని ఈ క్రింది సంబంధిత కోడ్ నెంబరుతో దీనికి ఎదురుగా బాక్సులను పూరించవలెను.

| | | | |
|---|---|---|---|
| 01-హిందూ | 02-ముస్లిం | 03-క్రిస్టియన్ | 04-సిక్కు |
| 05-జైనమతం | 06-బౌద్ధమతం | 07-జొరాస్ట్రియనిజమ్ | 99-ఇతరములు |

కాలం నెం.10 :ఇంటి గోడలు మరియు ఇంటి పైకప్పు కొరకు ఉపయోగించిన వస్తువుల ఆధారముగా ఇంటి రకమును ఈ క్రింది కోడ్ తో పూరించవలెను.

01-పక్కా (సిమెంట్ కాంక్రీటు, ఇటుకలు, స్టోన్స్, ఐరన్ మరియు ఇతర మెటల్ రేకులు, కలప, పెంకులు, బండలు, పి.వి.సి. మరియు ఏ.సి. రేకులు మొదలుగున్నవి. పక్కా వస్తువులు వాడినచో), 02-కచ్చా (కాలని ఇటుకలు, మట్టి, గడ్డి, తాటాకు, వెదురు మొదలుగున్నవి పక్కా కాని వస్తువులు వాడినచో), 03-సెమీ పక్కా (ఇట్టి యొక్క గోడలు, పైకప్పులలో ఏదైనా ఒకటి మాత్రమే పక్కా వస్తువుతో కట్టిన యెడల)

కాలం నెం.10ఏ: పై కప్పునకు ఉపయోగించిన వస్తువులకు కోడ్‌లు క్రింది భాగమున ఇవ్వబడినవి. పై కప్పునకు వాడిన వస్తువు సరిగా తెలుసుకొని దానికి సరియైన సంకేతముతో ఈ కాలంనకు ఎదురుగా వున్న బాక్సులను పూరించవలెను.

01-గడ్డి/తాటాకు/వెదురు 02-ప్లాస్టిక్/పాలిథిన్/టార్పాలిన్ 03-జి.ఐ/మెటల్ సిమెంటు రేకులు, 04-కలప 05-పెంకులు/షాబాద్ బండలు 06-కాంక్రీటు 99-ఇతరములు

కాలం నెం.11 : ఆ ఇంటి యొక్క స్థల విస్తీర్ణము వివరములను ఆ యొక్క కుటుంబ యజమానిని అడిగి తెలుసుకొని దానికి ఎదురుగా వున్న గళ్ళలో చదరపు గజములలో పూరించవలెను.

కాలం నెం.11.ఏ: ఈ కాలమ్ పూరించునప్పుడు ప్రస్తుత నిర్మాణపు సరియగు కట్టడ విస్తీర్ణం, తదుపరి ప్రస్తుత నిర్మాణపు విస్తీర్ణం చ.అ. కచ్చా/పక్కా/సెమి పక్కా తెలియుజేయవలెను.

కాలం నెం.12 : ఆ ఇంటిలో స్నానాల గది మరియు మరుగుదొడ్డి మినహాయించి మొత్తం రూముల సంఖ్యలను దానికి ఎదురుగా ఉన్న గళ్లలో నింపవలెను.

కాలం నెం.13 : ఆ ఇల్లు దేనికొరకు ఉపయోగించుచున్నారో ఈ క్రింద చూపిన కోడ్‌లలో ఏది సరియైనదో గుర్తించి దానికి ఎదురుగా వున్న గళ్ళను ఆ యొక్క కోడ్‌తో పూరించవలెను.

01-నివాసము 02-వాణిజ్యము 03-ప్రజా అవసరముల కొరకు 04-మిళితము 05-ఖాళీ 99-ఇతరములు

కాలం నెం.14 : ఇంటి నిర్మాణము చేసినటువంటి ప్రాంతమునకు సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది సరియైనదో గుర్తించి సంబంధిత కోడ్‌తో దానికెదురుగా వున్న గళ్ళను పూరించవలెను.

01-నది/కాలువ గట్టుపై, చెరువు గట్టుపై, 02- కొండచరియలు విరిగేపడే ప్రదేశము నందు 03-కొండలు అంచు భాగంలో 04-విద్యుత్ (హైటెన్షన్) వైర్ల కింద బాగమున 05-క్వారీల దగ్గర 99-ఇతరములు

కాలం నెం.15 : ఆ ఇంటి నేలకు వాడిన వస్తువుకు సంబంధించిన కోడ్‌లను ఈ క్రింద చూపుట జరిగినది. అందులో ఏది సరియైనదో గుర్తించి దానికి ఎదురుగా వున్న గళ్ళను ఆ యొక్క కోడ్‌లతో పూరించవలెను.

01-మట్టి 02-బంకమట్టి 03-ఇటుకలు 04-సిమెంటు 05-మొజాయిక్/పెంకులు/టైల్స్
06-షాబాద్/తాండూరు/కడప రకాలు వంటివి 07-మార్బుల్/గ్రానైట్ కాని 99-ఇతరములు

కాలం నెం.16 : ఆ ఇంటి యొక్క యజమాన్య స్వభావమునకు సంబంధించిన కోడ్‌లను ఈ క్రిందచూపుట జరిగినది.
01-అద్దె 02-స్వంతం

కాలం నెం.17 : ఆ ఇంటి స్థలమునకు సంబంధించిన హక్కుల వివరముల కోడ్‌లను ఈ క్రిందచూపిన విధంగా ఆ యొక్క కోడ్‌లను పూరించవలెను.

01-పట్టా 02-స్థలముపై హక్కుల ధృవీకరణ పత్రము
03-ప్రైవేటు భూమి అక్రమ స్వాధీనము 04-ప్రభుత్వ భూమి అక్రమ స్వాధీనము
05-రిజిస్టర్ కాని ధృవపత్రములు (నోటరీ) 06-కొన్ని ధృవీకరణ పత్రములు
07-వారసత్వపు హక్కులు 08-ఎటువంటి హక్కులు లేవు

కాలం నెం.18 : ఆ ఇంటి యొక్క వెలుతురుకు (లైటింగ్) సంబంధించిన కోడ్‌లను ఈ క్రింద చూపిన విధంగా అందులో ఏది సరియైనదో గుర్తించి దానికి ఎదురుగా వున్న గళ్ళను ఆ యొక్క కోడ్ పూరించవలెను.

01-విద్యుత్ 02-కిరోసిన్ 03-కట్టెలు 99-ఇతరములు

కాలం నెం.19 : ఆ ఇంటికి ఉన్న విద్యుత్ సౌకర్యములు ఈ క్రింది చూపిన వాటిలో ఏది సరియైనదో గుర్తించి ఆ యొక్క కోడ్‌ను దానికి ఎదురుగా ఉన్న గళ్ళలో నింపవలెను.

01-మీటరుతో 02-మీటరు లేకుండా 03-సౌలభ్యం లేదు

కాలం నెం.20 : ఆ ఇంటిలో వంటకు వాడే ఇంధనమునకు సంబంధించిన ఈ క్రింది చూపిన సంబంధిత కోడ్‌ను పూరించవలెను.

01-ఎల్.పి. గ్యాస్ సిలిండర్ 02-విద్యుత్ 03-కిరోసిన్ 04-బొగ్గు
05-కట్టెలు 06-సోలార్ 99-ఇతరములు

కాలం నెం.21 : ఆ కుటుంబము యొక్క రేషను కార్డుకు సంబంధించిన కోడ్‌లను ఈ క్రింద చూపుట జరిగినది. అందులో ఏది సరియైనదో గుర్తించి దానికి ఎదురుగా వున్న గళ్ళను ఆ యొక్క కోడ్‌లతో పూరించవలెను.

01-అన్నపూర్ణ 02-అంత్యోదయ 03-తెలుపు రంగు 04-గులాబి రంగు 05-ఇతరములు

(మరియు సంబంధిత కార్డు నెంబరు కూడా ప్రక్కనున్న గళ్ళలో నింపవలెను)

కాలం నెం.23 : ఆ కుటుంబము యొక్క మరుగుదొడ్డి వసతికి సంబంధించి ఈ క్రింది కోడ్‌లతో సరియైన దానిని పూరించవలెను.

01-సొంత మరుగుదొడ్డి 02-సొంత డ్రై మరుగు దొడ్డి 03-భాగస్వామ్య మరుగుదొడ్డి
04-భాగస్వామ్య డ్రై మరుగుదొడ్డి 05-కమ్యూనిటీ మరుగుదొడ్డి 06-కమ్యునిటీ డ్రై మరుగుదొడ్డి
07-ఆరుబయట బహిర్భూమి

కాలం నెం.24 : ఆ ఇంటి కామన్ మరుగుదొడ్లపై నెలకు ఎంత ఖర్చు చేయుచున్నారో రూపాయలలో అక్కడ చూపబడిన బాక్సులలో, ఈ క్రింది కోడ్‌లలో సరియైన దానిని పూరించవలెను.

01-రూ. 50 లోపు, 02-రూ. 50 నుంచి రూ.100, 03-రూ. 101 నుండి రూ.200, 04-రూ.201 మరియు ఆపైన

కాలం నెం.25 : ఆ ఇంటిలో మరుగుదొడ్డి వాడుచున్న వారి వివరములను దానికి సంబందించిన కోడ్‌లతో పూరించవలెను.

01 - స్త్రీలు మాత్రమే
02 - స్త్రీలు మరియు వృద్ధులు మాత్రమే
03 - స్త్రీలు మరియు పిల్లలు మాత్రమే
04 - స్త్రీలు, వృద్ధులు మరియు పిల్లలు మాత్రమే
05 - అందరూ
06 - ఎవరూ ఉపయోగించుట లేదు

కాలం నెం.26 : ఆ ఇంటియందు స్నానాల గదికి సంబంధించిన కోడ్‌లను ఈ క్రింద చూపుట జరిగినది. అందులో ఏది సరియైనదో గుర్తించి దానికి ఎదురుగా వున్న గళ్ళను ఆ యొక్క కోడ్‌తో పూరించవలెను.

01- ఇంటి ఆవరణలో 02 - ఆవరణ బయట 03-కమ్యూనిటీ స్నానాల గది 04-స్నానాల గది లేదు

కాలం నెం.26ఎ: స్నానాల గదికి సంబందించిన రకాలను క్రింది కోడ్‌లలో చూపుట జరిగినది. అందులో ఏది సరియైనదో గుర్తించి దానికి ఎదురుగా వున్న గళ్ళను ఆ యొక్క కోడ్‌తో పూరించవలెను.

01 - తాత్కాలిక స్నానాల గది (పాలిథిన్ కవర్ / బట్టలతో) 02 - కచ్చా 03 - పక్కా

**విభాగము II.2 : మౌళిక వసతులు:**

కాలం నెం.30 : ఆ ఇంటిలో త్రాగునీరు సౌకర్యపు స్థితికి సంబంధించిన కోడ్‌లను ఈ క్రింది చూపిన వాటిలో సరియైనదానిని పూరించవలెను.

01-వ్యక్తిగత నీటి కుళాయి, 02-ప్రజలకు అందుబాటులో ఉండే మంచినీటి సరఫరా (ప్రభుత్వ కుళాయి), 03-ఇంటి బయట నీటిలో గొట్టపు బావి/బోరు బావి/చేతి పంపు, 04-ఇంటి ఆవరణలో బోరు బావి/చేతి పంపు నుండి, 05-మంచినీటి బావి నుండి, 06-చెరువు/కుంట నుండి, 07-నది/కాలువ/సరస్సుల నుండి 08-మంచినీటి ట్యాంకర్ ద్వారా, 09-మంచినీటి సరఫరా లేదు, 99-ఇతరములు

కాలం నెం.31 : ఆ ఇంటిలో త్రాగునీరు లభ్యం కాని పక్షంలో ఎంత దూరములో లభ్యమగుచున్నదో (కిలో మీటర్లు) స్థితికి సంబంధించిన కోడ్‌లను ఈ క్రింద చూపిన వాటిలో సరియైన దానిని పూరించవలెను.

01. 0.5 కి.మీ. కంటే తక్కువ
02. 0.5 - 1.00 కి.మీ.
03. 1.00 నుండి 2.00 కి.మీ.
04. 2.00 నుండి 5.00 కి.మీ. ఆపైన

కాలం నెం.32 : మున్సిపల్/ప్రభుత్వ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా ఎన్ని రోజుల కొకసారి చేయబడుచున్నదో ఆ సంబందిత కోడును బాక్సులలో నింపవలెను.

కాలం నెం.33 : మున్సిపల్/ప్రభుత్వ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరాకు ఎన్ని గంటలు చేస్తున్నారో, అట్టి స్థితిని ఈ క్రింది కోడ్ ప్రకారం పూర్తి చేయవలెను.

01. 8-24 సంవత్సరాలు 02. 4-8 సంవత్సరాలు,
03. 4-1 సంవత్సరాలు, 04. ఒక (1) గంట కంటే తక్కువ

కాలం నెం.34 : ఆ ఇంటిలో మంచినీటిపై నెలకు ఖర్చు చేయుచున్నది రూపాయలలో ఎదురుగా ఉన్న గళ్ళలో ఈ క్రింది కోడ్ ప్రకారముగా పూరించవలయును.

01. రూ.50/- కంటే తక్కువ, 02. రూ.51/- నుండి రూ.100/- వరకు
03. రూ.101/- నుండి రూ.200/- వరకు, 04. రూ.200/-ల కంటే ఎక్కువ

కాలం నెం.35 : ఆ ఇంటినుండి వచ్చే మురుగునీరు బయటకు పోయే స్వభావమునకు సంబంధించి ఈ క్రింది కోడ్ లలో సరియైనదానిని పూరించవలెను.

01. పై కప్పులేని కచ్చా కాలువ 02. పై కప్పులేని పక్కా కాలువ
03. వీధి/ప్రైవేటు/సోక్ పిట్ 04. భూగర్భ కాలువ

కాలం నెం.36 : ఆ ఇంటి వీధిలో వీధిదీపాల పరిస్థితికి సంబంధించి ఈ క్రింది కోడ్‌లలో సరియైన దానితో పూరించవలెను.

01. విద్యుత్తు సదుపాయం లేదు 02. బల్బు 03. ట్యూబ్ లైట్ 04. మెర్క్యు రీ/సోడియం లైట్

కాలం నెం. 37 : ఆ ఇంటిముందు రోడ్డు స్థితికి సంబంధించిన ఈ క్రింది కోడ్‌లలో సరియైన దానితో పూరించవలెను.

01. రోడ్డు లేదు 02. కచ్చా 03. మట్టిరోడ్డు
04. మెటల్ రోడ్డు 05. తారురోడ్డు 06. సిమెంటు రోడ్డు

కాలం నెం.38 : ఆ ఇంటి యందలి చెత్తను బయటకు వేయు విధమునకు సంబంధించిన ఈ క్రింది కోడ్‌లలో సరియైన దానితో పూరించవలెను.

01. రహదారి ప్రక్కన 02. ఖాళీ ప్రదేశంలో 03. మురికి కాలువలో
04. చెత్తకుండి 05. ఇంటింటికి చెత్తను సేకరించుట

కాలం నెం.39 : చెత్తను చెత్తకుండీలో (డస్ట్‌బిన్) లో వేస్తున్న యెడల ఎన్ని రోజుల కొకసారి మున్సిపాలిటి వారు తీసుకువెళుతున్నారు. ఈ క్రింద చూపిన వివరములను పరిశీలించి అందులో ఏది సరియైనదో గుర్తించి దానికి ఎదురుగా వున్న గళ్ళను ఆ యొక్క కోడ్‌తో పూరించవలెను.

01. రోజూ 02. రెండు రోజులకు ఒకసారి 03. వారమునకు ఒకసారి
04. 15రోజుకు ఒకసారి 05. సేకరణ లేదు.

కాలం నెం.41 : చెత్తను ఇంటి నుండి బయటకు తరలించుటకు నెలసరి ఖర్చు ఈ క్రింది కోడ్‌ల ప్రకారము పూర్తి చేయండి.

01. రూ.50లోపు, 02. రూ.51నుండి రూ.100వరకు
03. రూ.101 నుండి రూ.200 వంకు 04. రూ.200 పైన

కాలం నెం.43 ః ఆ ఇంటి వారు (5 కి.మీ. లోపు) ఎటువంటి ఆరోగ్య సౌకర్యం కలిగియున్నచో దానికి సంబంధించిన కోడ్‌లను ఈ క్రింద చూపుట జరిగినది. అందులో ఏది సరియైనదో గుర్తించి దానికి ఎదురుగా ఉన్న గళ్ళను ఆ యొక్క కోడ్‌తో పూరించవలెను.

01. పి.హెచ్.సి./యు.హెచ్.సి., 02. ప్రభుత్వ డాక్టరు, 03. ప్రైవేటు హాస్పిటల్/నర్సింగ్ హోమ్,
04. ప్రైవేటు క్లినిక్, 05. ఆర్.ఎమ్.పి., 06. ఆయుర్వేదిక్/హోమియో,
07. అర్హత లేని వృత్తి కలిగిన వ్యక్తి

కాలం నెం.44 ః ఆ ఇంటిలో వైద్య చికిత్సకు పురుషులు గత సంవత్సరం ఎన్నిసార్లు వైద్యుని దగ్గరకు వెళ్ళారో ఈ క్రింది కోడ్‌లలో సరియైన దానితో పూరించవలెను.

01. వారానికి ఒక్కసారి, 02. 2నుంచి 3సార్లు నెలకు, 03. నెలకు ఒక్కసారి,
04. ఆరు నెలలకు ఒక్కసారి 05. సంవత్సరానికి ఒక్కసారి 06. ఎప్పుడు వెళ్లలేదు

కాలం నెం.45 ః ఆ ఇంటిలో వైద్య చికిత్సకు స్త్రీలు గత సంవత్సరం ఎన్నిసార్లు వైద్యుని దగ్గరకు వెళ్ళారో ఈ క్రింది కోడ్‌లలో సరియైన దానితో పూరించవలెను.

01. వారానికి ఒక్కసారి, 02. 2నుంచి 3సార్లు నెలకు, 03. నెలకు ఒక్కసారి,
04. ఆరు నెలలకు ఒక్కసారి 05. సంవత్సరానికి ఒక్కసారి 06. ఎప్పుడు వెళ్లలేదు

కాలం నెం.46 ః ఆ ఇంటిలో వైద్య చికిత్సకు (పురుషులు) నెలకు ఖర్చు చేయు స్థితికి సంబంధించిన ఈ క్రింది కోడ్ లలో సరియైన దానితో పూరించవలెను.

01. 50 రూపాయలు కంటే తక్కువ 02. 50 నుండి 100 రూపాయలు
03. 101 నుండి 200 రూపాయలు 04. 201 నుండి 500 రూపాయులు
05. 501 నుండి 1000 రూపాయలు 06. 1000 రూపాయలు కంటే పైన
07. ఏమియూ లేదు.

కాలం నెం.47 ః ఆ ఇంటిలో వైద్య చికిత్సకు (స్త్రీలు) నెలకు ఖర్చు చేయు స్థితికి సంబంధించిన ఈ క్రింది కోడ్‌లలో సరియైన దానితో పూరించవలెను.

01. 50 రూపాయలు కంటే తక్కువ 02. 50 నుండి 100 రూపాయలు
03. 101 నుండి 200 రూపాయలు 04. 201 నుండి 500 రూపాయులు
05. 501 నుండి 1000 రూపాయలు 06. 1000 రూపాయలు కంటే పైన
07. ఏమియూ లేదు.

## విభాగము - II.3 ః వలసలు - వివరములుః

కాలం నెం.48 ః మీరు ఈ పట్టణమునకు వలస వచ్చిన యెడల, ఎన్ని సంవత్సరములనుండి నివసించుచున్నారు అనే వివరములను ఎదురుగా వున్న గడిలో నింపవలెను.

కాలం నెం.49 ః మీరు ఎక్కడనుండి వలస వచ్చినారు అనే దానికి సంబంధించి కింది కోడ్‌లను చూపుట జరిగినది. అందులో ఏది సరియైనదో నిర్ధారించిన పిదప అట్టి కోడ్ తో దానికి ఎదురుగా వున్న గళ్ళను నింపవలెను. అందులో ఏది సరియైనదో నిర్ధారించిన పిదప అట్టి కోడ్‌తో దానికి ఎదురుగా వున్న గళ్ళను నింపవలెను.

01. మన రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల నుండి

02. ఇతర రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాల నుండి

03. మన రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల నుండి

04. ఇతర రాష్ట్రాలలోని పట్టణ ప్రాంతాల నుండి

05. లోకల్

కాలం నెం.49ఎః ఈ కాలమ్ పూరించునప్పుడు అవును/కాదు తెలియజేయవలెను. (వలస వచ్చిన కుటుంబం వారికి సొంత యిల్లు ఈ పట్టణములోగాని / దేశంలో వేరే పట్టణంలో గాని లేదు)

కాలం నెం.50 ః మీ కుటుంబము వలస వచ్చిన విధానముకు సంబంధించి కింద కోడ్‌లను చూపుట జరిగినది. అందులో ఏది సరియైనదో నిర్ధారించిన పిదప అట్టి కోడ్‌తో దానికి ఎదురుగా వున్న గళ్ళను నింపవలెను.

01. సీజనులలో మాత్రమే 02. శాశ్వతము

కాలం నెం.51 ః వలస వచ్చిన రెండు కారణముల గూర్చి ఈ క్రింది కోడ్‌ల ప్రకారము పూర్తి చేయవలెను.

01. నిరుద్యోగము 02. తక్కువ వేతనం 03. అప్పులు 04. కరువు
05. అప్పటివరకు నివసించిన ప్రదేశంలో ఘర్షణలు, 06. విద్య 07. పెళ్ళి
08. పనిలేకపోవుట 99. ఇతరములు

**విభాగము - II. 4 ః మాతా శిశు మరణాలుః**

కాలం నెం.52 ః ఆ కుటుంబములో గత నాలుగు సంవత్సరములలో, 0 నెలల నుండి 5సం. రాల వయస్సు గల పిల్లలకు శిశు మరణాలు సంభవించినట్లైతే, జన్మించిన మరియు మరణించిన వారి యొక్క సంఖ్య, మరణించినప్పటి వయసు (సంవత్సరములు మరియు నెలలలో) సంబంధిత కాలంలో నింపి కారణాలు ఈ క్రింది చూపబడిన కోడ్‌లలో నింపవలెను.

01. అతిసార వ్యాధి, శ్వాసకోశ వ్యాధులు, తట్టు వ్యాధి, కోరింత దగ్గు వ్యాధుల కారణంగా

02. పోషకాహార లేమి 03. గాయాలు, ప్రమాదాల కారణంగా

04. తక్కువ బరువుతో జననం 05. నెలలు నిండక ముందే జననం

06. కష్టమైన కాన్పు 99. ఇతర కారణాలు

కాలం నెం. 53 ః ఆ కుటుంబములో గత నాలుగు సంవత్సరములలో, పేర్కొనబడిన సందర్భములలో మరణించిన మహిళల వివరములు కుటుంబ సర్వే నమూనాలో చూపిన కాలంలో నింపి కారణాలు ఈ క్రింది చూపబడిన కోడ్‌లలో నింపవలెను.

1. రక్తస్రావము, 02. ప్రసవ సమయములో రక్తపోటు 03. గర్భస్రావాలు 04. బాలింతలలో వచ్చే ఇన్ ఫెక్షన్ లు 05. రక్తహీనత 06.అతిసార వ్యాధి, శ్వాసకోశ వ్యాధులు, తట్టు వ్యాధి, కోరింత దగ్గు వ్యాధుల కారణంగా 07. పోషకాహార లేమి 08. గాయాలు, ప్రమాదాల కారణంగా, 09. కష్టమైన కాన్పు 10. ఇతర కారణాలు

**విభాగము II.5 ః కుటుంబ సభ్యుల యొక్క వివరములుః**

కాలం నెం. 54 ః ఆ ఇంటిలోని కుటుంబ సభ్యుల యొక్క క్రమ సంఖ్యను వ్రాయవలెను.

కాలం నెం.55 ః (ఎ) ఆ ఇంటిలోని కుటుంబ సభ్యుల యొక్క వివరములు ఇంటిపేరు, యజమానితో సహా వ్రాయవలెను.

(బి) కుటుంబంలోని సభ్యులు ఉపాధి కలిగిన వారి పేర్లు, ఇంటి పేరుతో సహా

(సి) కుటుంబములోని ఉపాధి లేని సభ్యుల పేర్లు, ఇంటి పేరుతో సహా

కాలం నెం.56 ః కుటుంబ సభ్యుల యొక్క పేరు ఎదురుగా వారి యొక్క వయస్సును తప్పక వ్రాయవలెను.

కాలం నెం.57 ః ఆ వ్యక్తి పురుషుడు/స్త్రీ అనేది కూడా ఇందులో వ్రాయవలెను. నపుంసకులు, ఆడ మగ లింగభేదం లేని వ్యక్తులు ఎవరైనా తటస్థ పడితే వారికి పురుషుడుగా వ్రాయాలి. దీనికి సంబంధించిన కోడ్‌లను చూపటమైనది. అందులో ఏది సరియైనదో గుర్తించి అట్టి దాని కోడ్‌లను నింపవలెను.

కాలం నెం.58 ః ఆ వ్యక్తి కుటుంబ యజమానితో గల సంబంధంలకు సంబంధించి కోడ్‌లను ఈ క్రింద చూపుట జరిగినది. అందులో ఏది సరియైనదో నిర్ధారించి అట్టి వివరములను కింది బాక్సులో నింపవలెను.

01. భార్య, 02. భర్త 03. తల్లి, 04. తండ్రి, 05. కొడుకు, 06. కోడలు, 07. కూతురు 08. అల్లుడు, 09. అన్న, 10. తమ్ముడు, 11. మనుమడు, 12. మనుమరాలు, 99. ఇతరములు

కాలం నెం.59 ః ఆ వ్యక్తికి వివాహము అయినదా లేదా? అయినచో 01 అని, లేదు 02 అని దానికి ఎదురుగా వున్న కాలంలో నింపవలెను.

01. పెళ్లి అయినది, 02. పెళ్లి కాలేదు 03. వర్తించదు 04. పెళ్లి వయసు రాని పిల్లలకు

కాలం నెం.60 ః అర్హులైన వారికి కుటుంబ నియంత్రణ జరిగినదా? అయితే అవును 01అని, లేదు 02 అని, స్థితికి సంబంధించి కింది కోడ్‌లను చూపుట జరిగినది. అందులో ఏది సరియైనదో నిర్ధారించి అట్టి వివరములను కింది కాలంలో నింపవలెను.

కాలం నెం.61 : ఆ కుటుంబంలోని సభ్యుల యొక్క విద్యార్హతకు సంబంధించి (సాధారణ) విద్యకు సంబంధించిన కోడ్‌లను ఈ క్రింద చూపబడిన వాటిలో ఏది సరియైనదో గుర్తించి అట్టి కోడ్‌లను దానికి ఎదురుగా వున్న కాలంలో నింపవలెను.

01. నిరక్షరాస్యత, 02. ప్రాథమిక విద్య, 03. మాధ్యమిక విద్య 04. మెట్రిక్యులేషన్
05. డిప్లొమా 06. డిగ్రి, 07. పి.జి. 08. ఇంజనీరింగ్/మెడిసిన్ 99. ఇతరములు

కాలం నెం.62 : ఆ కుటుంబానికి సభ్యుల యొక్క విద్యార్హతకు సంబంధించి వృత్తి, విద్యలకు సంబంధించిన కోడ్ లను ఈ క్రింద చూపబడిన వాటిలో ఏది సరియైనదో గుర్తించి అట్టి కోడ్‌లను దానికి ఎదురుగా ఉన్న కాలంలో నింపవలెను.

01. ప్రీ ఎమ్ ప్లాయ్ మెంట్ ట్రైనింగ్, 02. ఇన్ సర్వీస్ ట్రైనింగ్, 03. స్కిల్ అప్ గ్రేడేషన్,
04. అప్రెంటీస్ షిప్ 05. సాఫ్ట్ స్కిల్స్ 06. ఎన్ట్రప్రీనియర్ షిప్
07. వంశపారంపర్య విద్య 99. ఇతరములు

కాలం నెం.63 : వృత్తి విద్య పొందినట్లైతే, ఆ సంస్థ:

01. ఐ.టి.ఐ., 02. పాలిటెక్నిక్, 03. ఒకేషనల్,
04. టెక్నికల్ స్కూల్/సంస్థ దానికి ఎదురుగా వున్న కాలంలో వ్రాయవలెను.

కాలం నెం.64 : ఆ కుటుంబ సభ్యులు చదువుకున్నట్లైతే ఏ భాషలో చదువుకున్నారో అట్టి భాషతో దానికి ఎదురుగా వున్న కోడ్‌లతో నింపవలెను.

కాలం నెం. 65 : ఆ కుటుంబంలో ఏ వ్యక్తికైనా నిస్సహాయ స్థితి ఉన్నట్లయితే దానికి సంబంధించిన కోడ్‌లను కింద చూపుటమైనది. అందులో ఏది సరియైనదో నిర్ధారించి అట్టి వివరములను కింది కాలంలో నింపవలెను.

01. శారీరక అంగవైకల్యము, 02. దృష్టిలోపము, 03. అంధులు, 04. శ్రవణ వినికిడి లోపము, 05. మానసిక అంగవైకల్యము, 06. బుద్ధిమాన్యము, 07. కుష్టు, 08. ఎయిడ్స్ 09. ఆయాసం, 10. టి.బి. (క్షయ), 11. డయాబెటిక్ (షుగర్ వ్యాధి), 12. గుండెనొప్పి, 13. మూత్రపిండాల వ్యాధి (కిడ్ని), 14. క్యాటర్యాక్ట్, 15. రేచీకటి, 16. కామెర్ల, 17. బోధకాలు 18. మూర్ఛ (పిట్స్), 19. సంతానలేమి, 20. వితంతువులు, 21. వీధి బాలలు, 22. ఒంటరి స్త్రీ, 23. అనాధలు, 24. మహిళా యాజమాన్య కుటుంబం/జోగిని లేదా మాతంగి, 25. బాలకార్మికులు (7-14 సం.రాల లోపు పిల్లలు) 26. సెక్స్ వర్కర్‌లు

కాలం నెం.66 : ప్రభుత్వ సహాయం (పథకంలు) పొందినట్లైతే దానికి సంబంధించిన కోడ్‌లను క్రింద చూపుటమైనది. అందులో ఏది సరియైనదో నిర్ధారించి అట్టి వివరములను కింది కాలంలో నింపవలెను.

01. వికలాంగుల ఫింఛను, 02. చేతి వృత్తులు/వీవర్స్/ఫించను, 03. వితంతు ఫించను, 04. వృద్ధాప్య ఫించను, 05. ఇన్సూరెన్స్ పథకం (అభయ హస్తం/అదర్ గ్రూపు ఇన్సూరెన్స్/ జనశ్రీ భీమా యోజన), 06. ఇందిరమ్మ ఇల్లు, 07. రాజీవ్ గృహకల్ప (ఇల్లు), 08. కళాకారుల ఫించను, 09. స్వాంతంత్య్ర సమరయోధుల ఫింఛను, 10. యస్.జె.యస్.ఆర్.వై/పి.యు.ఆర్.వై లోను సౌకర్యములు 11. దీపం పథకం 99. ఇతర ప్రభుత్వ సౌకర్యములు

కాలం నెం.67 ః ఆ కుటుంబములోని సభ్యుల వృత్తి వర్గీకరణకు సంబంధించిన కోడ్‌లను కింద చూపుటమైనది. అందులో ఏది సరియైనదో నిర్ధారించి అట్టి వివరములను కింది కాలంలో నింపవలెను.

01. ఉద్యోగిత / ఉపాధి, 02. నిరుద్యోగిత, 03. చదువుకొనుట 99. వర్తించదు.

కాలం నెం. 68 ః ఆ కుటుంబంలోని సభ్యులెవరైనా స్వయం సహాయక సంఘంలో సభ్యురాలు అయినచో వారి సంఘం పేరును ఈ కాలంలో వ్రాయవలెను.

## విభాగము II.6.1 ః జీవనోపాదులు - ఉద్యోగుల వివరములు (కాలం నెం.68 లో కోడ్ నెం.1 అయిన ఎడల)

కాలం నెం.69 ః ఆ కుటుంబంలోని సభ్యులెవరైనా ఉద్యోగం చేయుచున్నట్లైతే అట్టి ఉద్యోగుల వివరములకు సంబంధించి కోడ్‌లను ఈ క్రింద చూపుటమైనది. అందులో ఏది సరియైనదో నిర్ధారించి అట్టి వివరములను కింది కాలంలో నింపవలెను.

01. స్వయం ఉపాధి, 02. జీతము పైన, 03. రెగ్యూలర్ గా వేతనముపైన, 04. రోజువారి వేతనముపైన, 99. ఇతరములు.

కాలం నెం.70 ః ఆ కుటుంబంలోని సభ్యులు చేయుచున్న ప్రధాన వృత్తికి సంబంధించి క్రింది కోడ్‌లను చూపుటమైనది. అందులో ఏది సరియైనదో నిర్ధారించి అట్టి వివరములను కింది కాలంలో నింపవలెను.

01. వ్యవసాయము/ఉద్యానవనాలు 02. తోపుడు బండి/చిరువ్యాపారాలు, 03. గృహసేవలు, 04. పారిశుధ్య పనివారు 05. చెత్త కాగితాలు ఏరువారు, 06. చౌకీదారు 07. నిర్మాణరంగ పనివారు 08. పారిశ్రామిక పనివారు 09. కాంట్రాక్టు పనివారు, 10. రోజువారి పనివారు, 11. ఎలక్ట్రీషియన్లు 12. వస్తువుల మరమ్మత్తులు, 13. నైపుణ్య కూలీలు 14. ప్లంబర్స్ 15. చేనేత కార్మికులు 16. చేతివృత్తి పనివారు/క్రాఫ్ట్ పనివారు, హస్తకళలు, 17. కేశాలంకరణ, సౌందర్యకళా సంబంధిత పనులు 18. డ్రైవింగ్, 19. ఆటోరిపేరింగ్, మోటారు మరమత్తులు 20. మెకానికల్ ఇంజనీరింగ్ సంబంధిత పనులు 21. కెమికల్ ఇంజనీరింగ్ సంబంధిత పనులు 22. ఫోటోగ్రఫీ సంబంధిత పనులు 23. శిశుపోషణ - సంరక్షణ సంబంధిత పనులు 24. ఆరోగ్యం - సంరక్షణ సంబంధిత పనులు 25. కార్యాలయ సంబంధిత పనులు 26. ముద్రణ సంబంధిత పనులు 27. హోటల్ మరియు రెస్టారెంటు సంబంధిత పనులు 28. పర్యాటక సంబంధిత పనులు 29. సెక్యూరిటీ సంబంధిత పనులు 30. కంప్యూటర్ సంబంధిత పనులు 31. క్రియేటివ్ ఆర్ట్, 32. లాండ్రీ 33. బొమ్మల తయారీ 34. క్యాండిల్ తయారీ 35. కృత్రిమ ఆభరణాల తయారీ 36. ఎంబ్రాయిడరీ 37. వంటలు 38. బేకరీ 39. మేకప్ 40. వడ్రంగి 41. చిత్రకళ 42. ఆహారము - తయారీ - తదితర సేవలు 43. ఇతర సేవలు - చిరు వ్యాపారాలు 44. రిక్షా కార్మికులు 45. సైకిల్ రిక్షా కార్మికులు 46. తోపుడు బండి నిర్వాహకులు(డ్రైవర్) 47. ఆటో రిక్షా డ్రైవర్లు 48. చిల్లర వ్యాపారం 49. పందులు/మేకలు/గొర్రెలు/కోళ్లు పెంపకం 50. గేదెల/ఆవుల పెంపకం 99. ఇతరములు.

కాలం నెం.71 ః ఆ కుటుంబంలో ఎవరైనా ఉపవృత్తిలో పాల్గొన్నట్లయితే 01 అని, లేనట్లయితే 02 అని ఆ కాలం ఎదురుగా నింపవలెను.

కాలం నెం.72 : కాలం నెం.71 నందు అవును (01) అయితే, అదనపు వృత్తికి సంబంధించి క్రింది కోడ్‌లలో ఏది సరియైనదో నిర్ధారించి అట్టి కోడ్‌ను దానికి ఎదురుగా ఉన్న గళ్ళను నింపవలెను.

01. వ్యవసాయము/ఉద్యానవనాలు 02. తోపుడు బండి/చిరువ్యాపారాలు, 03. గృహసేవలు, 04. పారిశుధ్య పనివారు 05. చెత్త కాగితాలు ఏరువారు 06. చౌకీదారు 07. నిర్మాణరంగ పనివారు 08. పారిశ్రామిక పనివారు 09. కాంట్రాక్టు పనివారు, 10. రోజువారి పనివారు, 11. ఎలక్ట్రీషియన్లు 12.ఎలక్ట్రానిక్ మరియు గాడ్ జెట్ మరమత్తులు 13. నైపుణ్య కూలీలు 14. ప్లంబర్స్ 15. చేనేత కార్మికులు 16. చేతివృత్తి పనివారు/క్రాఫ్ట్ పనివారు, హస్తకళలు 17. కేశాలంకరణ, సౌందర్యకళా సంబంధిత పనులు 18. డ్రైవింగ్ 19. ఆటోరిపేరింగ్, మోటారు మరమత్తులు 20. మెకానికల్ ఇంజనీరింగ్ సంబంధిత పనులు 21. కెమికల్ ఇంజనీరింగ్ సంబంధిత పనులు 22. ఫోటోగ్రఫీ సంబంధిత పనులు 23. శిశుపోషణ - సంరక్షణ సంబంధిత పనులు 24. ఆరోగ్యం - సంరక్షణ సంబంధిత పనులు 25. కార్యాలయ సంబంధిత పనులు 26. ముద్రణ సంబంధిత పనులు 27. హోటల్ మరియు రెస్టారెంటు సంబంధిత పనులు 28. పర్యాటక సంబంధిత పనులు 29. సెక్యూరిటీ సంబంధిత పనులు 30. కంప్యూటర్ సంబంధిత పనులు 31. క్రియేటివ్ ఆర్ట్ 32. లాండ్రీ 33.బొమ్మల తయారీ 34. క్యాండిల్ తయారీ 35. కృత్రిమ ఆభరణాల తయారీ 36. ఎంబ్రాయిడరీ 37. వంటలు 38. బేకరీ 39. ఆహార్యము (మేకప్) 40. వడ్రంగి 41. చిత్రకళ 42. ఆహారము తయారీ - తదితర సేవలు 43. ఇతం సేవలు - చిరు వ్యాపారాలు 44. రిక్షా కార్మికులు 45. సైకిల్ రిక్షా కార్మికులు 46. తోపుడు బండి నిర్వాహకులు (డ్రైవర్) 47. ఆటో రిక్షా డ్రైవర్లు 48. చిల్లర వ్యాపారం 49. పందులు/కోళ్లు/మేకలు/గొర్రెలు పెంపకం 50. గేదెల/ఆవుల పెంపకం 99. ఇతరములు

కాలం నెం.73 : కాలమానపు (సీజనల్) వృత్తికి సంబంధించి క్రింది కోడ్‌లలో ఏది సరియైనదో నిర్ధారించి అట్టి కోడ్ ను దానికి ఎదురుగా ఉన్న గళ్ళను నింపవలెను.

01. వ్యవసాయము/ఉద్యానవనాలు 02. తోపుడు బండి/చిరువ్యాపారాలు, 03. గృహసేవలు, 04. పారిశుధ్య పనివారు 05. చెత్త కాగితాలు ఏరువారు 06. చౌకీదారు 07. నిర్మాణరంగ పనివారు 08. పారిశ్రామిక పనివారు 09. కాంట్రాక్టు పనివారు, 10. రోజువారి పనివారు, 11. ఎలక్ట్రీషియన్లు 12.ఎలక్ట్రానిక్ మరియు గాడ్ జెట్ మరమత్తులు 13. నైపుణ్య కూలీలు 14. ప్లంబర్స్ 15. చేనేత కార్మికులు 16. చేతివృత్తి పనివారు/క్రాఫ్ట్ పనివారు, హస్తకళలు 17. కేశాలంకరణ, సౌందర్యకళా సంబంధిత పనులు 18. డ్రైవింగ్ 19. ఆటోరిపేరింగ్, మోటారు మరమత్తులు 20. మెకానికల్ ఇంజనీరింగ్ సంబంధిత పనులు 21. కెమికల్ ఇంజనీరింగ్ సంబంధిత పనులు 22. ఫోటోగ్రఫీ సంబంధిత పనులు 23. శిశుపోషణ - సంరక్షణ సంబంధిత పనులు 24. ఆరోగ్యం - సంరక్షణ సంబంధిత పనులు 25. కార్యాలయ సంబంధిత పనులు 26. ముద్రణ సంబంధిత పనులు 27. హోటల్ మరియు రెస్టారెంటు సంబంధిత పనులు 28. పర్యాటక సంబంధిత పనులు 29. సెక్యూరిటీ సంబంధిత పనులు 30. కంప్యూటర్ సంబంధిత పనులు 31. క్రియేటివ్ ఆర్ట్ 32. లాండ్రీ 33.బొమ్మల తయారీ 34. క్యాండిల్ తయారీ 35. కృత్రిమ ఆభరణాల తయారీ 36. ఎంబ్రాయిడరీ 37. వంటలు 38. బేకరీ 39. ఆహార్యము (మేకప్) 40. వడ్రంగి 41. చిత్రకళ 42. ఆహారము తయారీ - తదితర సేవలు 43. ఇతం సేవలు - చిరు వ్యాపారాలు 44. రిక్షా కార్మికులు 45. సైకిల్ రిక్షా కార్మికులు 46. తోపుడు బండి నిర్వాహకులు (డ్రైవర్) 47. ఆటో రిక్షా డ్రైవర్లు 48. చిల్లర వ్యాపారం 49. పందులు/కోళ్లు/మేకలు/గొర్రెలు పెంపకం 50. గేదెల/ఆవుల పెంపకం 99. ఇతరములు

కాలం నెం. 74 : ఆ కుటుంబ సభ్యులెవరైనా ఉద్యోగము (పని) చేయుచున్నట్లైతే వారు పనిచేయుచున్న ప్రధాన ప్రదేశంనకు సంబంధించిన కోడ్‌లను ఈ క్రింద చూపుటమైనది. అందులో ఏది సరియైనదో నిర్ధారించి అట్టి కోడ్‌ను దానికి ఎదురుగా వున్న కాలంలో నింపవలెను.

01. స్లమ్ ఏరియా లోపల, 02. స్లమ్‌కు బయట (0.5 కి.మీ. లోపు) 03. స్లమ్‌కు బయట (0.5 - 1.0 కి.మీ) 04. స్లమ్‌కు బయట (1.00 - 2.00 కి.మీ) 05. స్లమ్‌కు బయట (2.00 - 5.00 కి.మీ) 06. స్లమ్‌కు బయట (5.00 కి.మీ నుంచి ఆ పైన) 99. ఇతరములు.

కాలం నెం.75 : ఆ కుటుంబంలోని సభ్యులెవరైనా ఏదైనా సంస్థ యందు పనిచేయుచున్నట్లైతే సంబంధిత సంస్థ యొక్క యాజమాన్యపు కోడ్‌లను ఈ క్రింది చూపబడిన వానిలో ఏది సరియైనదో గుర్తించి అట్టి వివరములను దానికి ఎదురుగా వున్న బాక్సులో నింపవలెను.

01. ప్రొప్రైటర్ స్థితి , 02. అదే కుటుంబ సభ్యులతో భాగస్వామ్యం, 03. వేరే కుటుంబ సభ్యులతో భాగస్వామ్యం , 04. ప్రభుత్వ / ప్రభుత్వ రంగం 05. ప్రైవేటు / ప్రైవేటు రంగం, 06. పబ్లిక్ / ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు, 07. కో-ఆపరేటివ్ సొసైటీలు/ ట్రస్టులు, ఇతర ప్రతిఫలాపేక్షలేని సంస్థలు, 08. గృహోద్యోగులు (ప్రైవేటు గృహములందు సేవకులు/వంట మనుషులు/వాచ్ మెన్, 99. ఇతరములు

కాలం నెం.76 : ఆ కుటుంబములో సభ్యులెవరైనా ఉద్యోగము చేయుచున్నచో అట్టి ఉద్యోగము ఏ రకమైన ఒప్పందము కలిగివున్నదో సంబంధిత ఉద్యోగము యొక్క ఒప్పందము కోడ్‌లను ఈ క్రింది చూపబడిన వానిలో ఏది సరియైనదో గుర్తించి అట్టి వివరములను దానికి ఎదురుగా వున్న బాక్సులో నింపవలెను.

01. వ్రాత పూర్వక ఒప్పందము లేదు, 02. వ్రాత పూర్వక ఒప్పందము,
03. వర్తించవు, 99. ఇతరములు.

కాలం నెం.77 : ఆ కుటుంబములో ఏ వ్యక్తికైనా సాంఘిక భద్రత కల్గివున్నట్లైతే సంబంధిత సాంఘీక భద్రత యొక్క కోడ్‌లను ఈ క్రింది చూపబడిన వానిలో ఏది సరియైనదో గుర్తించి అట్టి వివరములను దానికి ఎదురుగా వున్న బాక్సులో నింపవలెను.

01. ప్రావడెంట్ ఫండ్/ఫించను మాత్రమే, 02. గ్రాట్యుటి, 03. ప్రావడెండ్‌ఫండ్ మరియు గ్రాట్యుటి, 04. ఇతర లాభములు, 05. పై వాటికి అర్హత లేదు, 99. పైవేవి వర్తించవు.

కాలం నెం.78 : ఆ కుటుంబం యొక్క నెలసరి ఆదాయం మొత్తంను ఈ క్రింది చూపబడిన వానిలో ఏది సరియైనదో గుర్తించి అందులో ఏది సరియైనదో నిర్ధారించి అట్టి వివరములను దానికి ఎదురుగా వున్న బాక్సులో నింపవలెను.

01. రూ. 500 లోపు., 02. రూ.500 నుండి 1000 వరకు,
03. రూ.1000 నుండి రూ.1500 వరకు, 04. రూ.1500 నుండి రూ. 2000
5. రూ.2000 నుండి రూ.4000 వరకు, 06. రూ.4000 నుండి రూ. 6000 వరకు
07. రూ.6000 పైబడి

కాలం నెం.79 : ఆ కుటుంబంలోని సభ్యులు ఎవరైనా రోజువారీ వేతనము (కూలీ) చేయుచున్నట్లైతే వివరముల కోడ్ లను ఈ క్రింది చూపబడిన వానిలో ఏది సరియైనదో గుర్తించి అట్టి వివరములను దానికి ఎదురుగా వున్న బాక్సులో నింపవలెను.

01. రూ.50 లోపు, 02. రూ.51 నుండి రూ.100 లోపు, 03. రూ.101 నుండి రూ.150లోపు, 04. రూ.151 నుండి రూ.200, 05. రూ.201 నుండి రూ.250, 06. రూ.251 నుండి రూ.300, 07. రూ.301 నుండి రూ.400, 08. రూ.401 నుండి రూ.500, 09. రూ.500 పైబడి.

కాలం నెం.80 : ఆ కుటుంబంలోని సభ్యులెవరైనా ఉద్యోగం (పని) ఆ నెలలో ఎన్ని రోజులు పని లభించును దానికి ఎదురుగా వున్న కాలంలో అట్టి పనిదినములు వ్రాయవలెను.

కాలం నెం.81 : ఆ కుటుంబంలోని పిల్లలెవరైనా చదువుచున్నట్లైతే ఆ పిల్లల విద్యపై నెలకు ఖర్చు చేసిన వివరములను రూపాయలలో దానికి ఎదురుగా వున్న కాలంలో వ్రాయవలెను.

కాలం నెం.82 : ఆ కుటుంబంలోని సభ్యులెవరికైనా ఆరోగ్యంపై నెలకు అయిన మొత్తం ఖర్చు వివరములను రూపాయలలో దానికి ఎదురుగా వున్న కాలంలో వ్రాయవలెను.

కాలం నెం.83 : ఆ కుటుంబం యొక్క నెలసరి మొత్తం ఖర్చు వివరములను రూపాయలలో దానికి ఎదురుగా వున్న కాలంలో వ్రాయవలెను.

**విభాగం II. 6.2 : నిరుద్యోగానికి కారణములు:** (కాలం నెం. 68లో కోడ్ నెం.2 అయిన ఎడల)

కాలం నెం.84 : ఆ కుటుంబంలోని సభ్యులెవరైనా నిరుద్యోగులైనట్లయితే (పని లేనట్లయితే) దానికి సంబంధించిన కోడ్ లను ఈ క్రింది చూపబడిన వానిలో ఏది సరియైనదో గుర్తించి అట్టి వివరములను దానికి ఎదురుగా వున్న బాక్సులో నింపవలెను.

01. నిరక్షరాస్యత, 02. వృత్తిపరమైన నైపుణ్యత లేకపోవుట, 03. ఉద్యోగ అవకాశము లేకపోవుట, 04. అంగవైకల్యం, 05. తక్కువ వేతనం, 06. పెట్టుబడి పెట్టే స్థోమత లేకపోవుట, 07. ఇప్పటివరకు చేసిన పనిని పోగొట్టుకొనుట, 08. పనిచేయుచున్న సంస్థ మూసివేయబడుట, 09. సంస్థలో కావలసినంత పనిలేకపోవుట (స్వయం ఉపాధి పొందిన వారు), 10. ఆయా ప్రాంతములో పనిలేకపోవుట (కూలీ పనివాళ్ళకు, 11. ఫ్యాక్టరీల మూత వలన జీతం లేకుండుట, 12. యజమాని కఠిన వైఖరి, 13. అనారోగ్యము, 99. ఇతరములు

కాలం నెం.85 : ఆ కుటుంబంలోని నిరుద్యోగ సభ్యులు ఎటువంటి పని చేయుటకు ఇష్టపడుచున్నారో దానికి సంబంధించిన కోడ్లను ఈ క్రింది చూపబడిన వానిలో ఏది సరియైనదో గుర్తించి అట్టి వివరములను దానికి ఎదురుగా వున్న బాక్సులో నింపవలెను.

01. గృహ సేవలు, 02. నిర్మాణరంగ పనివారు, 03. ప్లంబర్, 04. ఎలక్ట్రీషియన్, 05. కుట్టుపని, 06. పర్యాటక రంగం, 07. హోటల్ రంగం, 08. చేతి వృత్తులు, 09. సౌందర్య మరియు కేశాలంకరణ తదితర పనులు, 10. డ్రైవింగ్, 11. తోళ్ళ వ్యాపార మరియు సంబంధిత పనులు, 12. ఫోటోగ్రఫీ/వీడియోగ్రఫీ, 13. శిశు సంరక్షణ/పోషకాహార నిర్వహణ, 14. పశు సంరక్షణ, 15. పాడి పరిశ్రమ 16. కోళ్ళ పరిశ్రమ, 17. ఆహార పదార్థాల తయారీ, 18. పారిశ్రామిక ఉత్పత్తుల తయారీ,

19. నూలు వడుకుట, నేయుట, 20. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, 21. కంప్యూటర్ హార్డ్‌వేర్ , 22. టైపింగ్/షార్ట్ హ్యాండ్, 23. సేల్స్ మరియు మార్కెటింగ్, 24. మెకానిక్ (మోటర్/ఎలక్ట్రానిక్స్/ఫ్రిజ్/ఎ.సి./సెల్ ఫోన్), 25. ఆరోగ్యం మరియు నర్సింగ్ సేవలు, 26. ప్రైమరీ టీచింగ్, 27. సెక్యూరిటీ గార్డ్స్, 28. ఇంటి/వంట పనివారు, 29. నర్సులు, 99. ఇతరములు.

కాలం నెం.86 : ఆ కుటుంబంలోని నిరుద్యోగ సభ్యులు ఎటువంటి వృత్తిపరమైన శిక్షణలు పొందుటకు ఇష్టపడుచున్నారో దానికి సంబంధించిన కోడ్‌లను ఈ క్రింది చూపబడిన వానిలో ఏది సరియైనదో గుర్తించి అట్టి వివరములను దానికి ఎదురుగా వున్న బాక్సులో నింపవలెను.

01. మెకానికల్ ఇంజనీరింగ్, 02. ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ లలో వివిధ ట్రేడ్‌లు, 03. కంప్యూటర్ ట్రేడ్‌లు, 04. సివిల్ ఇంజనీరింగ్ ట్రేడ్లు, 05. కెమికల్ ఇంజనీరింగ్ - ట్రేడ్లు, 06. తోళ్ల పరిశ్రమ సంబంధిత పనులు, 07. టెక్స్‌టైల్ సంబంధిత పనులు, 08. చేతి వృత్తులు, 09. కేటరింగ్, పోషకాహారం, హోటల్ మరియు రెస్టారెంట్, 10. క్రియేటివ్ ఆర్ట్/ఆర్టిస్ట్, 11. వ్యవసాయము మరియు ఆహారము, 12.పంటలు కాని వ్యవసాయము మరియు ఇతర సంబంధిత పనులు, 13. ఆరోగ్య మరియు ప్యారా మెడికల్ సేవల సంబంధిత పనులు, 14. సలహాలు మరియు వ్యాపార సంబంధిత పనులు, 15. డ్రైవింగ్ మోటర్ మెకానిక్, 16. కేశాలంకరణ, బ్యూటీషియన్ సంబంధిత పనులు, 17. విహార యాత్ర నిర్వహణ సంబంధిత పనులు మరియు యాత్రా నిర్వాహకులు, 18. ఫోటోగ్రఫి మరియు సంబంధిత పనులు, 19. పిల్లల సంబంధిత పోషణ, సంరక్షణ పనులు, 20. జర్నలిజమ్, 21. డి.టి.పి. 22. కుట్టుపని/చేనేత పనులు 23. వ్యాపార అభివృద్ధి కార్యక్రమం, 24. సెక్యూరిటీ గార్డ్స్, 25. ఇంటి/వంట పనివారు, 26. నర్సులు, 99. ఇతరములు

కాలం నెం.87 : ఆ కుటుంబంలోని నిరుద్యోగ సభ్యులు ఎవరైనా ఎటువంటి సహాయం కోరుచున్నారు అనే దానికి సంబంధించిన కోడ్‌లను ఈ క్రింది చూపబడిన వానిలో ఏది సరియైనదో గుర్తించి అట్టి వివరములను దానికి ఎదురుగా వున్న బాక్సులో నింపవలెను.

01. అవసరము లేదు, 02. తక్కువ వడ్డీ రుణాలు, 03. ఋణము, 04. ముడిపదార్థములు సరఫరా, 05. మార్కెట్ సౌలభ్యము, 06. శిక్షణ, 07. వసతి, 08. ఉద్యోగము, 09. వర్తించదు, 99. ఇతరములు.

కాలం నెం.88 : పైవన్నియు పూర్తి చేసిన తరువాత ఇంకను ఏమైనా ప్రత్యేక కారణములు ఉన్నచో ఆ కారణములను కూడా ఎన్యూమరేటర్ గారు వ్రాయగలరు.

కాలం నెం.89 : ఈ వివరములను (1) కుటుంబ సభ్యుడు, (2) సేకరించిన వారు, (3) పరిశీలించినవారు మరియు (4) సంబంధించిన ఆఫీసరు తప్పక తమ సంతకములను తేదితో సహా చేయగలరు.

బి) సర్వే రెండవ భాగము, పేదరికపు కుటుంబ సర్వే, బేసిక్ సౌకర్యములు మరియు జీవనోపాధుల వివరములు: సర్వే రెండవ భాగములో 89 కాలంలలో సుమారుగా 473 (ఆప్షన్) వివరములలో ఆ కుటుంబం యొక్క బేసిక్ సౌకర్యములు, పేదరికపు వివరములు మరియు జీవనోపాధుల సమాచారమును ఇంటింటికి సేకరించవలెను.

**B1**: సర్వే చేయు పద్ధతులు - కమ్యూనిటి ద్వారాః- ఈ యొక్క సర్వేను ఎస్.హెచ్.జి/ఎస్.ఎల్.ఎఫ్/సి.బి.ఒ. ల నుండి ఎంపిక చేయబడిన సర్వేయర్లు/సూపర్‌వైజర్లు, కమ్యూనిటీ అభివృద్ధి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది మరియు ఇతరులచే ఇట్టి సర్వే చేయబడును.

**B2**: సర్వే చేయు పద్ధతిః - ఈ యొక్క సర్వేను సర్వేయర్లు ప్రతి ఇంటింటికి వెళ్ళి సమాచారమును సేకరించవలెను. ప్రతి 200 కుటుంబములకు ఒక ఎన్యూమరేషన్ బ్లాకుకు ఒక సర్వేయరును ఎంపిక చేయవలెను. సమాచార సేకరణలో కమ్యూనిటీ పాల్గొనునట్లు చూడవలెను. అదేవిధంగా ఒక సూపర్‌వైజర్ కు 5గురు సర్వేయర్లు ఉండేటట్లు ఏర్పాటు చేయవలెను. మరియు ఆ యొక్క పట్టణాలలో ఈ యొక్క సర్వేకు సంబంధించిన విషయము ప్రజలకు తెలియచేయుటకు మున్సిపల్ కమీషనర్ గారు, కొంతమంది మున్సిపల్ సిబ్బందిని, కమ్యూనిటీ సిబ్బందిని ఎంపిక చేయవలెను. అదే విధంగా పూరించిన నమూనాను ర్యాండమ్ పద్ధతిలో 10శాతం వరకు స్లమ్‌చార్జ్ ఆఫీసర్ పరిశీలించవలెను. కమ్యూనిటీ సూపర్‌వైజర్ 100 శాతం సర్వే ఫారములను పరిశీలించవలెను.

**B 2.1:** సర్వేయర్లు మరియు సూపర్‌వైజర్లు - నియామక విధానముః

పట్టణములోని స్లమ్‌లో ఉన్న కుటుంబములను అనుసరించి, ప్రతి 200 కుటుంబములకు ఒక ఎన్యూమరేషన్ బ్లాకును ఏర్పాటు చేసియుంటిమి. ఒక ఇ.బి. కి ఒక సర్వేయర్లు అలాగే ప్రతి 1000 కుటుంబాలకు లేదా (5గురు సర్వేయర్లకు, ఒక సూపర్‌వైజరును నియామకం చేయవలెను)

**B 2.2:** సర్వేయర్లు నియామకం ః

ప్రతి 200 కుటుంబములకు లేదా ఎన్యూమరేషన్ బ్లాకుకు ఒక సర్వేయరును ఆర్.సి.యు.ఎస్/పట్టణ సి.ఆర్.పి.లు / ఎన్.హెచ్.జి., 10వ తరగతి పాస్ లేదా ఫెయిల్ నాయకురాల్లు లేదా సభ్యులను సర్వేయర్లు/ఎన్యూమరేటర్లుగా ఎంపిక చేయవలెను.

**B 2.3:** సూపర్‌వైజర్లు, నియామకం ః సూపర్‌వైజరును 1000 కుటుంబాలకు లేదా 5గురు సర్వేయర్లు ఒకరిని నియమించవలెను. వీరిని ఎన్.హెచ్.సి./ఎస్.ఎల్.ఎఫ్/ఒ.బి/ కార్యవర్గ సభ్యుల నుండి ఎంపిక చేయవలెను. మరియు వీరు ఆ యొక్క స్లమ్‌లో అన్ని కుటుంబ సభ్యులలో సమావేశములు ఏర్పాటుచేసి సరైన సమాచారమును సర్వేయర్లకు అందచేసేటట్లు చేయవలెను.

**B 2.4:** కమ్యూనిటీ అభివృద్ధి మరియు మున్సిపల్ సిబ్బందిః కమ్యూనిటీ అభివృద్ధి సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది అయిన కమ్యూనిటీ ఆర్గనైజర్ (సి.ఒ), రెవిన్యూ, పారిశుధ్యపు, టౌన్‌ప్లానింగ్ మరియు ఇంజనీరింగు మొదలగువారిని ఒక్కొక్క స్లమ్‌కు ఒకరిని స్లమ్ ఇన్‌ఛార్జిగా నియామకం చేయవలెను. వీరు సర్వే చేసిన నమూనాలను సర్వే చేయు సమయంలో 10శాతం వరకు చేయవలెను. అదేవిధంగా కంప్యూటరీకరణచేయు ముందు 100శాతం వరకు ఆ యొక్క సర్వేను పరిశీలించవలెను. అదేవిధంగా సంబంధిత స్లమ్ చార్జిఅధికారి ఆ యొక్క సమాచారము కంప్యూటరీకరణ పూర్తి చేయించవలెను. టి.పి.ఆర్.ఒ/పి.ఆర్.పి.లు కూడా సర్వే చేసిన వివరములు ఏ రోజుకు ఆ రోజు ర్యాండమ్ 2శాతం పరిశీలన చేయవలెను.

**B 2.5:** పరిశీలనాధికారి నియామకం ః సంబంధిత పట్టణ మున్సిపల్ కమీషనర్‌లు మరియు (జి.హెచ్.ఎమ్.సి., జి.వి.యం.సి) పరిధిలోని సర్కిల్‌లో గల డిప్యూటీ మున్సిపల్ కమీషనర్‌ను పట్టణ ఇన్‌చార్జి అధికారులుగా నియామకం చేయుట జరిగినది. వీరు ఈ యొక్క సర్వే పూర్తి చేయుటకు బాధ్యత వహించెదరు.

- చార్జి అధికారులు, ఏ రోజుకు ఆ రోజు సర్వే పై సంబంధిత టి.పిఆర్.ఓ/సి.ఓ లలో పరిశీలన చేయుదురు.
- అదేవిధంగా ఆ యొక్క జిల్లా ప్రాజెక్టు అధికారి వారి పరిధిలో గల యుఎల్ బిలలో వారి యొక్క స్పెషలిస్ట్ లచే కూడా ఆ యొక్క సర్వే చేసిన నమూనాలను పరిశీలింపచేయవలెను.
- అదే విధంగా ప్రాంతీయ సంచాలకులు మున్సిపల్ పరిపాలనా అధికారిగారు, వారి పరిధిలోగల అన్ని పట్టణాలలో ఈ యొక్క కుటుంబ సర్వే - 2009 గుణాత్మకంగా నిర్ధిశించిన కాలంలో పూర్తి చేయించే బాధ్యత వీరిపై ఉంటుంది.

**B.3:** **కెపాసిటీ బిల్డింగ్/శిక్షణలుః** కుటుంబ సర్వే కార్యక్రమములో పాల్గొను ప్రాంతీయ/జిల్లా మరియు మున్సిపల్ పరిధిలోగల అందరు సంబంధిత అధికారులకు ఆయా పరిధిలో శిక్షణలు ఇవ్వబడెను.

**శిక్షణలుః రీజనల్ శిక్షణలుః** రీజనల్ వారీగా ప్రతి రీజనల్ లో వున్న సర్వే సంబంధిత అంశాలపై సంబంధిత జిల్లాల ప్రాజెక్టు అధికారులకు, నిపుణులకు (స్పెషలిస్టులకు), మున్సిపల్ కమీషనర్ లకు ఒకరోజు శిక్షణ ఆర్.డి.ఎం.ఎ ఆద్వర్యంలో ఇవ్వవలెను.

**జిల్లాలో శిక్షణలుః** జిల్లా పరిధిలో సంబంధిత జిల్లా ప్రాజెక్టు అధికారి ఆద్వర్యంలో టౌన్ ప్రాజెక్ట్ అధికారి/పి.ఆర్.పి, సి.ఒ.లు, మున్సిపల్ పరిధిలోని స్పెషలిస్ట్లకు మరియు డెటాఎంట్రీ ఆపరేటర్ లకు ఒకరోజు శిక్షణను జిల్లా స్పెషలిస్టుల సహకారంతో ఇవ్వవలెను.

**మున్సిపల్ నందు శిక్షణలుః** మునిసిపల్ పరిధిలో మున్సిపల్ కమీషనర్ గారి ఆద్వర్యంలో సర్వేయర్లకు సూపర్వైజర్లకు మున్సిపల్ సిబ్బందికి మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు టి.పి.ఆర్.ఓ మరియు స్పెషలిస్టుల సహకారంతో ఒకరోజు శిక్షణ ఇవ్వవలెను.

## C. డేటా వివరములను పొందుపరచుటః

- పేద ప్రాంతముల వారీగా సమాచారమును కంప్యూటరీకరణ చేయవలెను.
- సమాచారమును కంప్యూటరీకరణకు ముందు పేదరిక సర్వే ఫారంలను కమ్యూనిటీ ఆర్గనైజర్చే (100శాతం) మరియు టి.పి.ఆర్.ఒ (25శాతం వరకు) పరిశీలించు విధంగా చర్యలు తీసుకొనవలెను.
- రెగ్యులర్ డేటా ఎంట్రీ ప్రారంభించుటకు ముందుగా నమూనా డేటా ఎంట్రీని 20 ఇళ్ల ఫారములను తీసుకొని చేయవలెను.
- ఒకసారి డేటా ఎంట్రీ పూర్తయిన తరువాత, ఫారముల మీద ఉన్న క్రమసంఖ్యతో వంద శాతం పరిశీలించి అవసరమైన చోట తప్పులు సరిదిద్దవలెను.

ఈ యొక్క సమాచారమును ఎప్పటికప్పుడు కంప్యూటరీకరణ చేయుటకు సంబంధిత మున్సిపల్ కమీషనర్ మరియు సంబంధిత జిల్లా ప్రాజెక్ట్ అధికారి (పట్టణ) ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకొని కంప్యూటరీకరణ పూర్తి చేయవలెను.

## D. పేదరిక సర్వే వివరాలు సేకరించుటలో నాణ్యత కొరకు సూచనలుః

1. పేద ప్రాంతములో ప్రణాళిక తయారీ, సమాజాభివృద్ధి కొరకు ఖచ్చితమైన మరియు పూర్తి పేదరిక సమాచారము అత్యవసరము. అత్యంత ముఖ్యమైనది. నాణ్యత కలిగిన పేదరిక సమాచారము కొరకు ఈ దిగువ చూపబడిన విషయములను పాటించవలెను.

- అన్ని గళ్ళు నింపబడినవో లేదో పరిశీలించుట.
- డోర్ నెంబర్లు సరిగా నింపబడినవో లేదో పరిశీలించుట.
- ఫారములందు వ్రాత చదువుటకు అనువుగా ఉన్నదో లేదో పరిశీలించుట.

- కోడ్ నెంబర్లను సరిగా ఉపయోగించారో లేదో పరిశీలించుటకు మొదలైనవి.

అన్ని నింపబడిన, పరిశీలించబడిన పేదరిక సర్వే ఫారంలను సంబంధిత పేద ప్రాంతము కొరకు నియమించబడిన, అధికారికి అందచేయవలెను.

**పాటించవలసిన నియమాలుః**

- ఫారం నందు ఏ గడి కూడా ఖాళీగా వుంచకూడదు. ఒకవేళ ఏదైనా ఒక అంశం వర్తించకపోతే నియమావళిలో పేర్కొన్న విధంగా ఎన్.ఏ (నాట్ అప్లికేబుల్) ను వ్రాయవలెను.
- వృద్ధాప్య ఫంచనుదారులు వితంతు ఫించనుదారులు మొదలగు వారిని వదిలిపెట్టకుండా పేదరిక సర్వే సమాచారం నందు వచ్చు విధముగా చూడాలి.
- పేద ప్రాంతాలలో ఉన్న అందరు స్వయం సహాయక సంఘంలో సభ్యురాళ్ళు అయినచో వారి పేరును పేదరిక సర్వే సమాచారంలోనికి వచ్చునట్లు చూడవలెను.
- నిస్సహాయతకు (వికలాంగుల, ఆరోగ్య, సామాజిక) సంబంధించిన సమాచారమును సేకరించునపుడు పేద ప్రాంతాల్లో వున్న ప్రజలతో సంపూర్ణ చర్చ జరిగిన తరువాతే నింపవలెను.
- అవివాహిత వ్యక్తులకు మరియు పిల్లలకు సంబంధించిన సమాచారమును నింపునప్పుడు కుటుంబ నియంత్రణకు సంబంధించిన కాలం యందు ఎన్.ఏ (నాట్ అప్లికేబుల్) ను నింపవలెను.

**లాభాలుః**

1. ఈ యొక్క సమాచారం సేకరించుటవలన భవిష్యత్తులో ఎప్పటికప్పుడు సాంఘిక మరియు ఆర్థిక మరియు జనాభా వివరములు క్రమబద్ధీకరించుటకు వీలు కలుగును.
2. ఆ స్లమ్‌లోని ఇంటి యజమానులు, అద్దెదారులు కట్టడముల రకములు మరియు వృత్తిదారుల వివరములు తెలుసుకొని వాటిపై విశ్లేషణ చేయుటకు వీలు కలుగును.
3. అదేవిధంగా ఆయా పట్టణాలలోని నీటి సరఫరా పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా మరియు ఆ యొక్క స్లమ్ కున్న రహదారి సౌకర్యములతో సహా సమాచారము తెలుసుకొనుటకు వీలు కలుగును.
4. ఈ సమాచారము సేకరించుట వలన ఆయా స్లమ్‌లోని నివాసితుల సంఘ సభ్యుల సాంఘిక భద్రత మరియు జీవనోపాధి అవకాశములు కల్పించుటకు ఈ సమాచారము తోడ్పడును.

**E. ముగింపుః**

2009వ, సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని పట్టణాలలో (125) జరుగు పేదరిక కుటుంబ సర్వేను ఆయా స్లమ్‌లలో ఉన్నటువంటి అన్ని కుటుంబాలు సర్వే చేయుటకు వచ్చిన సర్వేయర్లకు సహకరించి కావలసిన సమాచారమును అందచేయగలరని కోరుచున్నాము.